

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
కరీంనగర్, రాజన్న సిరిసిల్ల
జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

బతుకమ్మ చీరల సబ్సిడీ అందించాలని 2న నిరసన దీక్ష



పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్

2లో...

ఆడబిడ్డల ఆశీర్వాదమే కొండంత బలం


- మంత్రి గంగుల కమలాకర్
- సీతారాంపూర్‌లో ఆత్మీయ సమ్మేళనం

8లో...



రైతుల మద్దతు ఎవరికో..

చక్కెర కర్మాగారం చుట్టే కోరుట్ల రాజకీయాలు



- బీఆర్ఎస్ వల్లే మూతపడిందని ప్రతిపక్షాల ఆరోపణలు
- అధికారంలోకి వస్తే తెరిపిస్తామని కాంగ్రెస్ హామీ
- రైతులు, కార్మికుల మద్దతు కోసం నేతల యత్నాలు..

కోరుట్ల నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ముఖ్యంగా మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట చక్కెర కర్మాగారం ప్రధాన ప్రచారం బిందువుగా మారింది. నియోజకవర్గంలో రైతుల ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. వారిని ఆకర్షించేందుకు నేతలు యత్నిస్తున్నారు.

2లో... - నవతెలంగాణ -మెట్‌పల్లి

కరీంనగర్ కలెక్టర్‌గా పమేలా సత్పతి, సీపీగా అభిషేక్ మహంతి

సీఎస్ ఉత్తర్వులు



పమేలా సత్పతి



అభిషేక్ మహంతి

నవతెలంగాణ - కరీంనగర్ :

కరీంనగర్ కలెక్టర్‌గా పమేలా సత్పతి, కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి నియమితులయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారీ ఉత్తర్వులు జారీ చేశారు. పమేలా సత్పతి ప్రస్తుతం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా ఉన్నారు. అభిషేక్ మహంతి రాచకొండ ట్రాఫిక్ డీసీపీగా ఉన్నారు. ఈసీ సిఫారసు మేరకు బదిలీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఏసీబీ వలలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం

13వేలు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

నవతెలంగాణ సిరిసిల్ల రూరల్ :

అవినీతి నిరోధక శాఖ అధికారులకు అధికారి చిక్కాడు. సిరిసిల్ల సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఉపేందర్‌రావు జిల్లాలోని విర్ణపెల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన భూక్యా సరిత టిప్పర్ సబ్సిడీ కోసం కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ హైదరాబాద్‌కు దరఖాస్తు చేసుకోగా.. అప్లికేషన్ సరితకు అనుకూలంగా పంపడానికి 30 వేల రూపాయల లంచం అడిగారు. 17వేల రూపాయలు ఈ నెల 26న తీసుకోగా, సోమవారం మిగతా 13000 సరిత మరిది భూక్య శివకుమార్ వద్ద పట్టణంలోని జెడ్పీ హై స్కూల్ గితానగర్‌లో తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి, నిందితున్ని ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్టు ఏసీబీ డిఎస్పి వి.వి.రమణమూర్తి తెలిపారు. ఏ అధికారైనా అవినీతికి పాల్పడితే 9154388954 సంప్రదించాలని కోరారు.



సీఎం సభాస్థలిని పరిశీలించిన ఎస్పీ



నవతెలంగాణ-జగిత్యాల :

ఈ నెల 2న ధర్మపురిలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పర్యటన సందర్భంగా పట్టణంలో జరుగు సభా స్థలాన్ని, హెలిప్యాడ్, వీఐపి పార్కింగ్, ట్రాఫిక్ రూట్ సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీఎం సభ జరిగే ప్రదేశంలో స్థానిక పోలీస్ అధికారులు బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి పలు సూచనలు చేశారు.అనంతరం ధర్మపురిలో ఎన్నికల నామినేషన్ సెంటర్ ను పరిశీలించి ఏర్పాటు చేయాల్సిన బందోబస్తు గురించి అధికారులకు సూచించారు.ఎస్పీ వెంట డీఎస్పిలు వెంకట స్వామి, రవీంద్ర కుమార్, ఎస్పీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు,సీఐ రమణమూర్తి, ఎస్ఐ దత్తాత్రేయ ఉన్నారు.

c m y k

మహిళా కాంగ్రెస్ కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా మహిళ కమిటీని ఎన్నుకున్నారు. మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన సతీమణి డాక్టర్ అనురాధ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు సత్య ప్రసన్నరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ మురుగన్ మునిరత్నం హాజరయ్యారు. అధ్యక్షురాలుగా బౌతు అంజలి, ఉపాధ్యక్షులు లచ్చవ్వ, బోయిని సుజాత, ప్రధాన కార్యదర్శి పారునంది రమ, కోశాధికారి సిర్ర కవిత, సంయుక్త కార్యదర్శి పరునంది సౌమ్య, కార్యవర్గ సభ్యులు మర్క రాజవ్వ, పారునంది సూరమ్మ, పారునంది పోషమ్మ, బూడిద పోచమ్మ, శకుంతల, ప్రచార కార్యదర్శి కిష్టమ్మ ఎన్నికయ్యారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన నాతికాడి విజయ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పల్లె ప్రభాకర్ గౌడ్ బాధిత కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2500 ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు. పల్లె రవిగౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, బండారి శ్రీనివాస్, గండి యాదగిరి, గండి రంజిత్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

సీడీపీ బృందం పరిశీలన


పలు రికార్డులను పరిశీలిస్తున్న సిడిపి బృందం

నవతెలంగాణ - జమ్మికుంట : పట్టణంలోని పలు పాఠశాలల్లో సోమవారం సిడిపి బృందం తనిఖీలు చేసింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడారు. సర్కారు బడుల ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభ్యున్నతి సాధించడంపై ,తద్వారా చదువుల్లో విద్యార్థుల అభ్యసన కనీస సామర్థ్యాలు, ప్రగతిని పరిశీలించేందుకు డైట్ కరీంనగర్ నుండి సిడిపి(కంటిన్యూవస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్) బృందం జమ్మికుంట మండలంలోని ఉన్నత పాఠశాల బాలురు, బాలికలు అలాగే తొలిమెట్టులో భాగంగా బాలికల ప్రాథమిక పాఠశాల, అంబేద్కర్ కాలనీ పాఠశాలలను కూడా సందర్శించారని తెలిపారు. పరిశీలనలో బి.ఓదెలు కుమార్, ఎండి షరీఫ్ అహమద్, సురేఖ, సరిత ఉన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

కరీంనగర్ అర్బన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.తాతాజీ


తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ అర్బన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.తాతాజీ అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజు నుంచి ఇప్పటి వరకు 42 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేసినట్టు చెప్పారు. రూ.66385 విలువైన 60.35 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ముందస్తుగా 12 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. అక్రమ మద్యం, గంజాయిలను అరికట్టేందుకు పెద్దఎత్తున దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమయపాలన పాటించని 4 మద్యం దుకాణాలు / బార్‌లపై కేసులు నమోదు చేశామన్నారు. అక్రమ మద్యం, గంజాయి లకు సంబంధించిన సమాచారాన్ని 8712658808 నెంబర్‌కు తెలియజేయాలని కోరారు.

దళారుల దోపిడీ నుండి రైతులను కాపాడాలి

సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి


కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతున్న బోయిని తిరుపతి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, దళారుల దోపిడీ నుండి రైతులను కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి డిమాండ్ చేశారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేటు వరి ధాన్యం కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలపు వరి ధాన్యం కోతలు మొదలై పది రోజులు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఐకెపి, డిసిఎంఎస్, పిఎసిఎస్ సెంటర్లు నిర్వహించకపోవడంతో దళారులు గ్రామాలలో రైతుల దగ్గరికి వెళ్లి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే చొరవ తీసుకొని జిల్లా కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. సిపిఐ నాయకులు గంగిపల్లి శంకర్, ముత్త ఎల్లస్వామి, రాజయ్య, ముత్త మల్లయ్య, శ్రీధర్, శీను, గట్టయ్య పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని అస్త్రంగా చేసుకుని కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. అధికార బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఇరుకున పెట్టి రైతులు, కార్మికుల మద్దతు కోసం కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. గతంలో బీజేపీ ఎంపీ అర్వింద్ గెలిచిన 100 రోజుల్లో పసుపుబోర్డు తెస్తామని హామీ ఇస్తే, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కూడా చక్కెర కర్మాగారం తెరిపిస్తామంటూ హామీ ఇచ్చిన మోసం చేశారని కాంగ్రెస్ నాయకులు నిలదీస్తున్నారు. అటు బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే చక్కెర కర్మాగారం మూతపడిందని ఆరోపిస్తోంది. దీంతో కోరుట్ల నియోజకవర్గంలో ప్రచారం మొత్తం చక్కెర కర్మాగారం చుట్టే తిరుగుతోంది. మీరంటే మీరంటూ ఒకరిపై ఒకరు నెపం నెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని ప్రణాళికలు వేస్తుండటంతో కోరుట్ల రాజకీయాలు రసవత్తరంగా మారాయి.

వేడెక్కుతున్న ఆరోపణలు..

ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గత ఎన్నికల్లో తనను గెలిపిస్తే వంద రోజుల్లో చక్కర కర్మాగారాన్ని తెరిపిస్తానని హామీ ఇచ్చారు. మాటిచ్చి ఎన్నికల్లో గెలిచి ఐదు ఏండ్లు దాటినా కర్మాగారం మాత్రం తెరిపించడంలో విఫలం చెందారని కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. దీంతో ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో రైతులు, కార్మికుల వ్యతిరేకత గెలుపోటములపై ఎంత ప్రభావం చూపిస్తుందో లేదోనని బీఆర్ఎస్ నాయకులు లెక్కలువేసుకొంటున్నారు.

స్పష్టత లేని పసుపు బోర్డు ప్రకటన..?

గత పార్లమెంట్ ఎన్నికల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని ప్రస్తుత ఎంపీ ధర్మపురి అర్వింద్ రైతులకు బాండ్ పేపర్ రాసిచ్చి రైతుల మద్దతుతో ఏకంగా ముఖ్యమంత్రి కూతురు కవిత పైనే విజయం సాధించారు. మొదట పసుపు బోర్డుకు బదులు స్పైస్ బోర్డ్ తెచ్చానని రైతులను మోసం చేసాడని ప్రత్యర్థులు ఆరోపిస్తుమడటంతో ఆరోపణల నుండి బయటబడటానికి ప్రధాని నరేంద్రమోదీతో పసుపు బోర్డు ప్రకటన చేయించినా, పసుపు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేస్తారో స్పష్టంగా చెప్పక పోవడంతో ఈ ప్రాంత రైతులు అయోమయంలో ఉన్నారు. పసుపు బోర్డు ప్రకటన ఎన్నికల స్టంటేనని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇలా రాజకీయనాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలతో కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికలకు నెలరోజుల ముందే వాతావరణం వేడెక్కింది. రాజకీయ నేతల ఆరోపణలు ఇంకా ఎక్కడివరకు వెళ్తాతయో వేచిచూడాలి.

(మొదటి పేజీ తరువాయి)

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : బతుకమ్మ చీరల సబ్సిడీ పవర్లూమ్ కార్మికులకు అందించాలని నవంబర్ 2న నిరసన దీక్ష చేపట్టనున్నట్టు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేష్ తెలిపారు. సోమవారం సిరిసిల్లలోని సిఐటియూ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పవర్లూమ్ కార్మికులకు 2021 బతుకమ్మ చీరల సబ్సిడీ అందించాలని నవంబర్ 2న ఉదయం 9 గంటలకు బివైనగర్ సిఐటియూ కార్యాలయం వద్దకు కార్మికులు రావాలని కోరారు. ఇప్పటికే సబ్సిడీ కోసం ఎన్నో రకాల ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహించినా అధికారులు, మంత్రి కేటీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్ పూర్తవడంతో పని లేకుండా పోయిందని, దసరా పండుగకు సబ్సిడీపై డబ్బులు వస్తాయని కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూసిన వారికి నిరాశే మిగిలిందన్నారు. పని లేకపోవడం వల్ల కార్మికులు అప్పు చేసుకుని పండుగ చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్‌కు నిజంగా కార్మికులపై ప్రేమ ఉంటే వెంటనే సబ్సిడీ డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, పట్టణ అధ్యక్షుడు నక్క దేవదాస్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, నాయకులు బేజిగం సురేష్, సబ్బని చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యకర్తలు సంయమనం పాటించాలి

జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి


సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి

నవతెలంగాణ - కరీంనగర్ : కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తులు పూర్తి స్థాయిలో కొలిక్కి రానందున సీపీఐ కార్యకర్తలు సంయమనం పాటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అన్నారు. సోమవాకరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగాన్ని కాపాడుట కోసం దేశ వ్యాప్తంగా వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తుల ఏకీకరణతో సీపీఐ ఇండియా కూటమిలో భాగస్వామ్యం కలిగి ఉన్నదని అన్నారు. నవంబర్ 1వ తేదీన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరగనుందని, ఆ సమావేశంలో రాష్ట్ర పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండి సీపీఐ శ్రేణులు పనిచేయాలని అన్నారు.

స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే


మాట్లాడుతున్న కర్ర అశోక్ రెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట : స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే, ఎస్ ఈ ఏ ఎస్ అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జమ్మికుంటలోని డిగ్రీ కళాశాలలో ఎంఈఓ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ కర్ర అశోక్‌రెడ్డి విచ్చేసి కార్యక్రమంపై పరీక్ష నిర్వహణపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరీక్షల మండల కోఆర్డినేటర్ ఆకుల సదానందం, కళాశాల కన్వీనర్ దాసరి మహేష్, మండలం నుంచి ఎన్నికైన 48పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తిరుపతి, సురేష్, మహేందర్ పాల్గొన్నారు.

రైతాంగానికి భరోసా కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వం

మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



నవతెలంగాణ - తిమ్మాపూర్ : రైతాంగానికి భరోసా కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని జూగుండ్ల, రాం హనుమాన్ నగర్, వచ్చునూర్, నేదునూర్, లక్ష్మీదేవిపల్లి, గొల్లపల్లి, గ్రామాలలో సోమవారం ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు,వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి జయపాల్‌రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్ : కాంగ్రెస్ అధిష్టానం తనకు కరీంనగర్ అసెంబ్లీ టికెట్ కేటాయిస్తామనే స్పష్టమైన హామీ ఇవ్వడం వల్లే కాంగ్రెస్‌లో చేరానని.. మాట మార్చిన కాంగ్రెస్ మోసం చేయడమే కాకుండా, గెలిచే అభ్యర్థులకు టికెట్ ఇవ్వకుండా తమకు తామే మోసం చేసుకుంటున్నారని కొత్త జయపాల్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు, వర్గ పోరు, టికెట్ల కేటాయింపులో అవకతవకలతో కలత చెంది కాంగ్రెస్‌కి రాజీనామా చేస్తున్నానని అన్నారు. తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని భావించి తన అభిమానులు, కార్యకర్తలు, మిత్రమండలి సభ్యులు, బంధుమిత్రుల సూచనల మేరకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరబోతున్నానని కొత్త జయపాల్‌రెడ్డి తెలిపారు.

ఆర్జీ-2 ఏరియాలో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ

ఆర్జీ-2 ఏరియా ఏంవిటిసిలో సోమవారం సింగరేణి స్థాయి 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు (2022) ఘనంగా నిర్వహించారు. ఈ రక్షణ పక్షోత్సవాలకు అఫిషియెటింగ్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి, రక్షణ కమిటి కన్వీనర్ ఏజీఎం (బిడి) సుషాంత సహ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రక్షణ కమిటి కన్వీనర్, ఎస్ఓ టు డైరెక్టర్ ఆపరేషన్స్ సుషాంత సహ మాట్లాడుతూ రక్షణతో పని చేయడంపై శిక్షణ కేంద్రంలో నేర్చుకున్న వాటిని పని స్థలలలో అవలంభించాలన్నారు. ఈ సందర్భంగా అఫిషియెటింగ్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాటాడారు. ఈ కార్యక్రమంలో రక్షణ కమిటీ సభ్యులు డీజీఎం, ఎస్డీ జెఏ హుస్సైనీ, పి.మహేశ్వర్ డిప్యూటీ మేనేజర్ ఏంవిటిసి ఎల్లందు, ఎస్ఓ టు జీఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణ అధికారి బి.రవీందర్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి గెలిపించండి..

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. ఇబ్రహీంపట్నం, మెట్టుపల్లి మండల పరిధిలోని గ్రామాలైన మేడిపల్లి, రాజేశ్వర రావుపేట్, చెర్ల కొండాపూర్, సత్తకపల్లి, ఎర్రపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. నా తనయుడైన డాక్టర్ సంజయ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పీస్ తిరుపతిరెడ్డి, కాట శ్రీధర్, ఆరేళ్లలక్ష్మి రాజగౌడ్, పాల్గొన్నారు.

బీఎస్పీ జగిత్యాల అభ్యర్థిగా బల్కం మల్లేష్ యాదవ్



నవతెలంగాణ-జగిత్యాల టౌన్

బీఎస్పీ పార్టీ జగిత్యాల అసెంబ్లీ అభ్యర్థిగా బల్కం మల్లేష్ యాదవ్‌ను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో బిసి సామాజిక వర్గానికి చెందిన బల్కం మల్లేష్‌యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించారు. యాదవ సంఘ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ కుల, సామాజిక అంశాలపై నిరంతర పోరాటం చేస్తున్నారు. అభ్యర్థిత్వానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, జిల్లా ఇన్‌చార్జిలు మద్దెల నారాయణ, చిర్ర శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దేవ్‌సింగ్ రాథోడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వైఎస్సార్ టీపీ మహిళ నేత

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకురాలు, ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండలం రాములపల్లెకు చెందిన బర్ల మమత కాంగ్రెస్‌లో చేరారు. కొంతకాలంగా వైఎస్సార్ టీపీలో చురు కుగా పని చేసిన మమత జగిత్యాల ఇందిరా భవన్‌లో కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పరుగు పందెంలో విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని సాతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినికి బాలపెల్లి రవీనా అండర్ 17 బాలికల విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో జగిత్యాల జిల్లాలో రెండవ స్థానంలో నిలిచింది. సోమవారం ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎన్.శ్రీహరి అభినందించారు. అనంతరం విద్యార్థిని సాల్వాతో సన్మానించారు.అలాగే జోనల్ స్థాయికి సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఈమెను సర్పంచ్ సుమలత రాజేష్, ఎంపీటీసీ శ్రీనివాస్ అభినందించారు.



నేడు ఏఐటీయూసీ 104వ ఆవిర్భావం



మాట్లాడుతున్న ఏఐటియుసి నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని

నేడు జరిగే ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేడు గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ, సాయంత్రం 5 గంటలకు జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, సింగరేణి కార్మికులు, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు గోసిక మోహన్, చెప్యాల భాస్కర్, బి.కనకయ్య, చెప్యాల మహేందర్ రావు, విక్రం, వినయ్, సంగి సమ్మయ్య జగన్నాథం, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్‌కుమార్ తదితరులున్నారు.

గౌడ కులస్తుల ఐక్యతను చాటాలి

గోపా ప్రధాన కార్యదర్శి కోటగిరి అరుణ్‌గౌడ్

నవతెలంగాణ -మెట్‌పల్లి

గౌడ కులస్తులు ఐక్యతగా ఉండి రాజకీయంగా ఉనికిని చాటుకోవాలని మెట్‌పల్లి గోపా ప్రధాన కార్యదర్శి కోటగిరి అరుణ్ గౌడ్ అన్నారు. పట్టణంలో సోమవారం గౌడ కులస్తుల గోపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 500ల సభ్యత్వాన్ని చేరుకొనేలా సంఘ సభ్యులు కృషి చేయాలని అన్నారు. గౌడ కులస్థులలో ఆర్థికంగా వెనబడిన వారిని గుర్తించి వారికి అండగా నిలిస్తూ, సామాజిక కార్యక్రమాల్లో గోపా సభ్యులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా గోపా మండల కమిటీని ప్రకటించారు. మెట్‌పల్లి గోపా మండల అధ్యక్షుడిగా సుద్దాల రాజేశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గుండవేని ప్రణయ్ గౌడ్, గుగ్గిల్ల నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శి కోటగిరి అరుణ్‌గౌడ్, కోశాధికారి మోత్కూరి రవీందర్ గౌడ్,కార్యనిర్వహణ కార్యదర్శిగా జుంగుల వెంకటేశ్ గౌడ్,సుద్దాల హారిక,సంయుక్త కార్యదర్శులుగా పోతుగంటి విక్రమ్‌గౌడ్, ఏనుగందుల ప్రసన్నగౌడ్, కార్యవర్గ సభ్యులు సుద్దాల భానుప్రసాద్, మాదస్తు అనూష,మామిడిపెల్లి రమేశ్, పుల్లూరి కృష్ణవేణి, చెర్లపల్లి అభినవ్ గౌడ్,పోతుగంటి అనంద్ గౌడ్ ,గౌరవ సలహాదారులు బత్తిని జగదీశ్వర్ గౌడ్, కోటగిరి నర్సయ్యగౌడ్, పుల్ల వెంకటేశ్వర్లులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వీరి ఎన్నికపట్ల గౌడ కులస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



ఎన్నికైన గోపా నూతన కార్యవర్గం

500మంది కాంగ్రెస్‌లో చేరిక



కండువా కప్పి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం కార్పొరేషన్ పరిధి 38వ డివిజన్‌లో ఆదివారం రాత్రి జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రజా దీవెన కార్యక్రమంలో బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు లక్కాకుల లక్ష్మణ్, సుమారు 500 మంది ఇందిరానగర్ కాలనీ వాసులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్కాకుల లక్ష్మణ్ మాట్లాడుతూ.. కులపోడని నమ్మి చందర్‌ను ఎమ్మెల్యేగా గెలిచేందుకు తన వంతు ప్రయత్నంగా రెండు నెలల జీతం(50వేలు) ఇచ్చి గనులపై పెద్ద ఎత్తున కార్మికులను కూడగట్టి మద్దతు తెలిపానని, యాజమాన్యం అప్పటి ఎమ్మెల్యే, చందర్‌ను గనులపై ప్రచారం చేయకుండా అడ్డుకున్నా ముందు నిలబడి ఎన్నో ఇబ్బందులకు గురైనా కూడా ఎమ్మెల్యేగా గెలిచేందుకు తన వంతు ప్రయత్నం చేశానని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక చందర్ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాత ఐలయ్య యాదవ్, ములుగు భీమయ్య, పొన్నాల శ్రీనివాస్, శోభన్ బాబు, చిలుముల చంద్రయ్య, కె.లక్ష్మయ్య, బండారు మల్లయ్య, అంజయ్య, మొగిలి, శేఖర్, ఎన్.వెంకటేశం తదితరులున్నారు.

మోసపూరిత మాటలను నమ్మొద్దు

రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజకవర్గానికి ఏమీ చేయని వారు ఒక అవకాశం ఇవ్వాలని దొంగ మాటలు చెప్తూ ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మోసపూరిత మాటలను నమ్మితే మన బతుకులు ఆగం కావడం గ్యారెంటీ రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.సోమవారం పాలకుర్తి మండలం బసం తనగర్‌లో ప్రజా అంకిత యాత్రలో భాగంగా ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజ సంక్షేమమే కోసమే ఆరటామని పడుతు న్నామని, తమకు మరోసారి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, సర్పంచ్‌లు కట్టెకోల వేణుగోపాల్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్‌కుమార్, నాయకులు అల్లం రాజన్న, ముల్కల కొంరయ్య, ముత్యం లక్ష్మణ్, సర్వర్ పాల్గొన్నారు.



బిఆర్ఎస్, సోమారపు వర్గం నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గోదావరిఖని:

అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామం నుంచి బిఆర్ఎస్, సోమారపు సత్యనారాయణ వర్గం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లగిశెట్టి ప్రకాశం, ఎగ్లాస్‌పూర్ మాజీ సర్పంచ్ కట్కూరు శంకర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ తీగుట్ల శ్రీనివాస్ కాంగ్రెస్‌తో చేరగా, వారికి రామ గుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జాతీయ ఉత్తమ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ నేషనల్ అవార్డును అందుకున్న కొండ దామోదర్

నవతెలంగాణ-గోదావరిఖని:

బెస్ట్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ నేషనల్ అవార్డు 2023ను గోదావరిఖని పట్టణానికి చెందిన కొండ దామోదర్ అందుకున్నారు. అక్టోబర్ 29 తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ ఆరవ తెలం గాణ రాష్ట్ర కాన్ఫరెన్స్లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అవార్డు అందజేసిన వారిలో అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్‌లతోపాటు అవార్డు గ్రహీత కొండ దామోదర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్ ఠాకూర్ పరామర్శ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లను సోమవారం ఉదయం కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న గుమ్మల నరేందర్‌ను పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

బిఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఆర్ఎంపి డాక్టర్ల ఫోరం అంతర్గాం మండల అధ్యక్షుడు డాక్టర్ కనకయ్య, అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉదరుకోట ప్రియాంక బిఆర్ఎస్‌లో చేరారు. బసంతనగర్‌లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అంతర్గాం మండల అధ్యక్షుడు తిరుపతి నాయక్‌తోపాటు పలువురు నాయకులు మడ్డి వెంకటేష్‌గౌడ్, శంకర్‌రెడ్డి, కుర్ర నూకరాజు తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా యాకుబ్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా యాకుబ్ నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనకు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియమాకానికి కృషి చేసిన మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌కు ఈ సందర్భంగా యాకుబ్ కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ అడేపు రాజేశం

నవతెలంగాణ-గోదావరిఖని:

పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, ఎల్కలపల్లి సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్ పర్శవేణ శ్రీనివాస్, వాసుదేవరావు ఆధ్వర్యంలో ఉమ్మడి రామగుండం బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ అడేపు రాజేశం, ఎల్కలపల్లి గ్రామ 2వ వార్డ్ మెంబర్ బండారి శ్రీనివాస్ పటేల్ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

c m y k

తెలంగాణ వెనకబాటుకు కాంగ్రెస్, బీజేపీలే కారణం

మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్


మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

తెలంగాణ వెనకబాటుతనానికి సమైక్య పాలకులు ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలే కారణమని బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. 50 సంవత్సరాల సమైక్య పాలనలో ఇక్కడి సంపదను దోచుకుని తెలంగాణను ఎండబెట్టారన్నారు. తెచ్చుకున్న తెలంగాణ వెలిగే విధంగా బీఆర్ఎస్‌ను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ పద్మనగర్‌లో ఆటో యూనియన్ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంత్రి గంగుల కమలాకర్ హాజరై మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాకముందు కరీంనగర్ ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. 50 సంవత్సరాల సమైక్య పాలనలో రోడ్లు లేక దరిద్రాన్ని చూశామని, శివారు కాలనీలకు వెళ్తే గుంతలమయమైన రోడ్లతో ఇబ్బందులు పడ్డ రోజులు ఇంకా గుర్తున్నాయన్నారు. పచ్చగా ఉన్న తెలంగాణలో సీఎం కేసీఆర్‌ను ఓడించి ఆంధ్రాలో విలీనం చేసేందుకు సమైక్య పాలకులు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకోసం ఇప్పటికే షర్మిలమ్మ, కేవీపీ, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిలు హైదరాబాద్‌లో పాగవేశారని విమర్శించారు. తెలంగాణను కాపాడేది కేసీఆర్ మాత్రమేనని, కేసీఆర్‌ను గెలిపించుకుని మన తెలంగాణను మనం కాపాడుకుందామన్నారు. మీ విలువైన ఓటును కాంగ్రెస్, బీజేపీ లకు వేసి వృథా చేయొద్దని, వారికి ఓటు వేసి గెలిపిస్తే మీ భూములను కబ్జా చేస్తారని హెచ్చరించారు. తెచ్చుకున్న తెలంగాణ వెలిగే విధంగా బీఆర్ఎస్‌ను గెలిపించుకుని, మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో హత్య రాజకీయాలు కుదరవు

ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



నవతెలంగాణ - హుజురాబాద్ : తెలంగాణలో బీజేపీ హత్యా రాజకీయాలు చేస్తుందని, తెలంగాణలో హత్యా రాజకీయాలు కుదరవని హుజురాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం హుజురాబాద్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు అత్యంత సన్నిహితుడైన రాజు అనే వ్యక్తి ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి ప్రయత్నించాడని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిజెపికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. గతంలో ఇక్కడి ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల కూడా కొంతమందిని హత్య చేయించారని ఆరోపించారు. బాలరాజు అనే వ్యక్తిని హత్య చేయించింది కూడా ఈటలనే అన్నారు. ప్రవీణ్ అనే యువకుడ్ని కూడా పోలీస్ స్టేషన్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించేలా చేసి ఆయన చావుకు కారణమయ్యాడని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో మర్రిపెల్లె గూడెంలో నాపై కూడా హత్యయత్నం చేయించారని అన్నారు. ప్రభాకర్ రెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడిన వారు ఎంత వారైనా సరే ఉపేక్షించవద్దని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

బుధవారం నుంచి పెద్ద ఎత్తున ప్రచారం మొదలుపెట్టనున్నట్టు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హుజురాబాద్ ప్రధాన చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరై మద్దతు ప్రకటించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ తరపున నాయకులు ప్రతి ఒక్కరూ పార్టీకి నిబద్ధులై ఉండాలని ఆయన అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం



నవతెలంగాణ - చొప్పదండి : రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మాట్లాడుతూ 2004లో ఆనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 108 సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, పెన్షన్, రుణమాఫీ వంటి పథకాలు ఇప్పటికీ అమలవుతున్నయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికీ ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేసిన దాఖలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీ సంక్షేమ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మునిగాల సుధాకర్‌గౌడ్, ముద్దసాని రంగన్న, కొత్తూరి మహేష్, కనుమల్ల రాజశేఖర్, నెల్లి సంతోష్, గోస్కుల కొమురెల్లి, రాజన్నల తిరుపతి, బుచ్చిలింగం, నల్లాల అఖిల్, నూనె శేఖర్, జక్కుల అనిల్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడలపై అవగాహన కల్పించాలి

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ - కరీంనగర్



విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సహించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేక అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్రీడా రంగాల్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని ఉత్తమంగా ఉండాలన్నారు. ఇటీవల పెద్దపల్లి జిల్లా రామగుండంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కరాటే పోటీలలో పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థిని పొన్నం శ్రీనిధి కరాటేలోని కుమిటే విభాగంలో అండర్-17 బాలికలలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చడమే కాకుండా త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా ఎంపికవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. రాష్ట్ర స్థాయిలోను విశేష ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విద్యార్థినికి పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్ విత్ వాకర్స్‌తో క్రికెట్ ఆడిన కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం ఉదయం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు మార్నింగ్ వాక్ చేశారు. మైదానంలో ఆయన్ని చూసిన వాకర్స్ ఆత్మీయంగా పలకరిస్తూ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం యువకులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జమ్మికుంట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేద్దామని అన్నారు. నియోజకవర్గంలో జమ్మికుంటకు ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే భాద్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే పట్టణంలోని ఓ హోటల్ టీ తాగుతూ అక్కడికి వచ్చిన వారిని అప్యాయంగా పలకిరించి కాసేపు ముచ్చటించారు. హుజూరాబాద్ నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే సూచనలు, సలహాలను ఆయన స్వీకరించారు. పలువురు వాకర్స్, సీనియర్ సిటిజెన్స్ సింగపురం రాజేశ్వర్రావుతో అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, ఎండి నలీం, శ్రీనివాస్, పూదరి శివకుమార్‌గౌడ్, ఎండి సలీం, సత్తిరెడ్డి, సుమన్, ముద్దమల్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ప్రభుత్వం మాదే.. అభివృద్ధి చేసేది మేమే..

ఎమ్మెల్యే రసమయి



నవతెలంగాణ - గన్నేరువరం : 'వచ్చే ప్రభుత్వం మాదే.. అభివృద్ధి చేసేది మేమే..' అని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని పారువెల్ల లక్ష్మి గణపతి ఆలయం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ ముడుపు కట్టి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామ మహిళలు బతుకమ్మ బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గోపాల్ పూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. పారువెల్ల చెరువు కట్టపై బ్రిడ్జి వేస్తామని హామీ ఇచ్చారు. జడ్పిటిసి మాడుగుల రవీందర్‌రెడ్డి, సర్పంచులు తీగల మోహన్‌రెడ్డి, చెన్నాల నగేష్, పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు గూడెల్లి తిరుపతి పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా జవ్వాజి ప్రభాకర్ గౌడ్



నవతెలంగాణ - తిమ్మాపూర్ : సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన జవాజి ప్రభాకర్ గౌడ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ తెలిపారు. సోమవారం ప్రభాకర్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టీమ్‌కు సెయింట్ జార్జ్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ - కొత్తపల్లి : కరీంనగర్‌లోని అంబేడ్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్ఈ) విద్యార్థులు ఆదివారం పాల్గొన్నారు. అభినవ్ (8వ), వెంకట రమణ (7వ), అశ్వత్ రెడ్డి (7వ), మీనాక్షి (7వ), వైనవి (7వ), ధుహిత (7వ) ఆరుగురు విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి తెలంగాణ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, ఈ రాష్ట్రస్థాయి పోటీలు నవంబర్ 4వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరగనున్నాయని అసోసియేషన్ వారు తెలిపారు. ఈ సందర్భంగా సెయింట్ జార్జ్-సీబీఎస్ఈ, పారడైజ్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ పి.ఫాతిమా రెడ్డి బాస్కెట్‌బాల్ కోచ్ వెంకటేష్‌ని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుతంగా ఆడాలని, నేషనల్‌కి చేరాలని ఆకాంక్షించారు.

బీఆర్ఎస్‌లో చేరిన పారడైస్ విద్యాసంస్థల అధినేత



నవతెలంగాణ - కరీంనగర్

సెయింట్ జార్జ్, పారడైస్ విద్యాసంస్థల అధినేత ఫాతిమారెడ్డి సోమవారం మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మేయర్ సునీల్‌రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, నందెల్లి మహిపాల్, నాయకులు గన్నాల రమేష్, సిరిపురం శ్రీకాంత్, సుంకె సత్యనారాయణ, పుల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నుంచి ఇద్దరు బీజేపీ కార్పొరేటర్ల సస్పెన్షన్

నవతెలంగాణ - కరీంనగర్ : పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడారని ఇద్దరు కార్పొరేటర్లను బీజేపీ రాష్ట్ర నాయకత్వం సస్పెన్షన్ చేసింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 32వ డివిజన్ కార్పొరేటర్ మర్రి భావన, 38వ డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవితో పాటు యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి సతీష్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేసింది. తక్షణమే ఈ సస్పెన్షన్ అమల్లోకి వస్తుందని పేర్కొంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని అలుగునూర్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్సీ కాలనీకి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, కార్పొరేటర్ సల్ల శారదరవీందర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామి, డివిజన్ అధ్యక్షుడు జాప శ్రీనివాస్‌రెడ్డి హాజరై వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ-పెద్దపల్లి

బాధ్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విని యోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలు -2023 సందర్భంగా స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య రథాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, అదనపు కలెక్టర్ అరుణ శ్రీలతో కలిసి జెండా ఊపి ప్రారం భించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్లను చైతన్య పరిచేందుకు, ఓటింగ్ శాతం పెరిగేలా, ప్రతి ఒక్కరూ



పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అవ గాహన కల్పించేందుకు ఓటర్ చైతన్య రథాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఓటరు చైతన్య రథాలతో పాటు సాంస్కృతిక సారథి కళాకారుల బృందం జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఎం.చేతన, రిటర్నింగ్ అధికారులు వి.హనుమానాయక్, మధు మోహన్, ఏసీపీలు, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, డీసీపీ ఎం.చేతన, రిటర్నింగ్ అధికారులు జే.అరుణశ్రీ, మధు మోహన్, హనుమా నాయక్‌లతో కలిసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీ లించారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి-విజల్ యాప్, జాతీయ గ్రీవెన్స్ సెల్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదు లను నోడల్ అధికారి ద్వారా వెంటనే క్షేత్రస్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటిని సత్వరమే పరిష్కరిం చాలని కలెక్టర్ అన్నారు.

ఫ్యాక్టరీ పునరుద్ధరణపై బీఆర్ఎస్‌కు చిత్త శుద్ధి లేదు..

చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించిన ఘనత కాంగ్రెస్‌దే..

వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్

నవతెలంగాణ-మేడిపల్లి



పథకాలు వివరిస్తున్న ఆది శ్రీనివాస్

ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణపై బీఆర్ఎస్‌కు చిత్త శుద్ధి లేదని వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. మేడిపల్లి మండలంలోని పొరుమల్ల, కట్లకుంట గ్రామాల్లో ఆది శ్రీనివాస్ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సమ యంలో ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చారని, కానీ స్వరాష్ట్రంలో ఆ ఫ్యాక్టరీ ఊసే లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యకమంలో ఉమ్మడి మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయ కులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ఏనుగు రమేష్‌రెడ్డి, నాగరాజు, శ్రీపతి దామో దర్, జంగంపల్లి విజయ్, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, ఉరుమల్ల లక్ష్మణ్, జలంధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

నవతెలంగాణ - కొడిమ్యాల

మండలంలోని తిప్పాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచ్ మ్యాకల లత మల్లేశం, ఉప సర్పంచ్ చిగుర్ల ధర్మేందర్, నల్ల గొండ ఉపసర్పంచ్ ఉమ్మారెడ్డి బాపురెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గట్ల మల్లారెడ్డి, వార్డు సభ్యులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నర్సింగాపూర్‌లో జిల్లా మహిళా సాధికార బృందం పర్యటన



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా మహిళా సాధికార బృందం సభ్యులు పాల్గొని అంగన్‌వాడీ టీచర్లకు మహిళా శక్తి స్కీమ్, బెట్టి బచావో బేటి పడావో, మహిళా సాధికారత, 181 సఖి, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, వివిధ హెల్ప్ లైన్‌పై వివరించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లావణ్య, డిస్టిక్ మిషన్ కో-ఆర్డినేటర్ అశ్విని, హేమశ్రీ, గౌతమి, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమావేశం

నవతెలంగాణ-జూలపల్లి

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 14వ సామాజిక తనిఖీ బృందం సమావేశం సోమవారం నిర్వహించారు. 19 నెలలకు సంబం ధించి వివిధ గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులు, పంచా యతీరాజ్ పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణు గోపాల్‌రావు, ఎస్ఆర్పీ సాయిలు, అంబుల్స్ మ్యాన్ శరత్, ఎంపీఓ కిరణ్, ఏపీవో సదానందం, పంచాయతీ కార్య దర్శులు డీఆర్పీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుని బిడ్డను ఆశీర్వదించి గెలిపించండి

బీఆర్ఎస్ రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ

సింగరేణి కార్మికుల కష్టాలు తెలిసి అసెంబ్లీలో గళం విప్పినవాడిని, ఉద్యమ నాయకుడిగా మరింత సేవలందించడానికే తపన పడుతున్నానని బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆర్జీ-2 పరిధి ఓసిపి-3 ఉపరితల గనిపై సోమవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. కోల్ ఇండియాలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అన్నారు. మారుపేర్ల సవరణ మినహా సాధారణ ఎన్నికలలో,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం కేసీఆర్, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షు రాలు కవిత నెరవేర్చారన్నారు. మరోసా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావు, ఆర్జీ-2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు మూల విజయా రెడ్డి, కార్పోరేటర్లు సాగంటి శంకర్,బాదే అంజ లీదేవి, ఇంజపురి పులిందర్,నాయకులు పాల్గొన్నారు.

ఐదేండ్లల్లో ఏం అభివృద్ధి జరిగిందో ప్రజలే ఆలోచించాలి

8వ కాలనీలో సోమారపు సత్యనారాయణ రోడ్ షో

నవతెలంగాణ-యైటింక్లైన్‌కాలనీ

రామగుండం దశ దిశ మార్చాను అని, అభివృద్ధి చేశానని, రామగుండం మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారయణ అన్నారు. సోమ వారం 8వ కాలనీలో ఆయన రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ రవి నాయక్‌కు కండువా కప్పి తన వర్గంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సోమారపు సత్యనారయణ మాట్లా డుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉన్నానని, 8 ఇంక్లైన్ కాలనీ ప్రజలకు తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు.



ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు

ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండం అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్, లావణ్య, జాలి రాజమణి, కుసుమ రవి నాయక్, కృష్ణ, ప్రవీణ్, బిక్షపతి, వీరన్న, సురేష్, సునీలు, చంద్రశకర్, డేవిడ్, సూరి, కిషోర్ పాల్గొన్నారు.



ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలి

నవతెలంగాణ-బుగ్గారం)

ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలని మంత్రి, ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అతిథులుగా పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్, జడ్పీటీసీ బాధినేని రాజేందర్, ఎంపీపీ బాదినేని రాజమణి,వైస్ ఎంపీపీ జోగినిపల్లి సుచందర్,పార్టీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్,మండల కో ఆప్షన్ మేంబర్ అబ్దుల్ రహమాన్,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాండ్ర సత్యనారాయణరావు,పార్టీ యూత్ అధ్యక్షులు కట్ట రాజేందర్, పట్టణ అధ్యక్షుడు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-జూలపల్లి

జూలపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి సుమారుగా 150 మంది పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రియాజు, శారద, ధారబోయిన సురేందర్, గణేష్, మహేష్, కొమురయ్య మహిళలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

బీజేపీ ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-మంథని

మంథని మండలం కన్నాల గ్రామంలోని శ్రీ వెంక టేశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డిలు ఎన్నికల ప్రచార రథానికి పూజ చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఒకసారి బీజేపీకి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంథని, కమాన్‌పూర్ మండలాల మహిళా మోర్చా అధ్యక్షురాలు బొసెల్లి మౌనిక, అలుగు కృష్ణవేణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ మల్యామోహన్‌రావు, కో కన్వీనర్ నాంపల్లి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై విస్తృత ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

నవతెలంగాణ-మంథని:

ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్, సత్య సాయినగర్‌తో పాటు పలు వీధుల్లో ఆరు గ్యారంటీలపై గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- కొడిమ్యాల

మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో చొప్పదండి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రవిశంకర్‌కు మద్దతుగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, చైర్మన్ మేనేని రాజనర్సింగరావు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్, తిరుమలాపూర్ సర్పంచ్ గంగుల పద్మ మల్లేశంయాదవ్, సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, అంకం రాజేశం, ఎంపి టీసీ మహేష్ గ్రామ అధ్యక్షుడు హరేంద్ర పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

కాంగ్రెస్ ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్

నవతెలంగాణ-పెగడపల్లి

కాంగ్రెస్‌తోనే పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని కాంగ్రెస్ ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని ఐత్ పల్లి, నందగిరి, నామాపూర్, నర్సింహునిపేట, మ్యాకవెంకయ్యపల్లి, ఎల్లాపూర్, కీచులాటలపల్లి, రాజారాంపల్లి గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు యువకులు గ్రామస్తులు లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ధర్మపురికి మంత్రి హోదాలో ఉన్న కొప్పుల ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షుడు సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి గోగురి సతీష్‌రెడ్డి, ఒరిగల శ్రీనివాస్,లింగాపూర్, బతికె పెల్లి, ఏడుమోటలపల్లి సర్పంచ్‌లు పాల్గొన్నారు.



నామాపూర్ లో ప్రచారంలో లక్ష్మణ్ కుమార్

పోలింగ్ అధికారులకు శిక్షణ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని మాస్టర్ శిక్షకులు తిరుపతి అన్నారు. వచ్చే నెల 30న జరుగనున్న రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులను కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గాల కేంద్రాలలో సోమవారం ప్రారంభించారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన పనులపై ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరుగుతుందని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీ.వీ.ప్యాట్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో శిక్షకులు జి.సంతోష్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, డిప్యూటీ సీఈవో రఘువరన్ పాల్గొన్నారు.

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

నవతెలంగాణ -ఎండపల్లి

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కమిటీని మండల అధ్యక్షుడు చొప్పదండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉండేడ గ్రామంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా చిలుక శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడిగా చొప్పదండి రాజయ్య, గంధం ఆనంద్, గంధం తిరుపతి, చిలుక లింగయ్య, ఉపాధ్యక్షుడిగా సౌదం నరేష్, చొప్పదండి శంకరయ్య, చిలుక అనిల్, గంధం రమేష్ , చిలుక రాకేష్ ప్రధాన కార్యదర్శి గంధం మహేష్, చిలుక అశోక్, కోశాధికారి మంతెన అజయ్, చిలుక ప్రవీణ్, ప్రచార కార్యదర్శి చొప్పదండి రాకేష్, చౌదం ప్రవీణ్ చొప్పదండి మల్లేష్, గంధం పెద్ద తిరుపతి, చిలుక సతీష్, కార్యవర్గ సభ్యులు గంధం మల్లేష్ చొప్పదండి శ్రీనివాస్ ,చిలుక మల్లేశం, చొప్పదండి చంద్రశేఖర్, తుడిచెర్ల ఎల్లయ్య, తోడిచెర్ల సతీష్, తుడిచెర్ల నవీన్‌ను నియమించారు.

ఉచిత వైద్య శిబిరాన్ని విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని గోదూరు గ్రామంలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో 118 మంది పరీక్షా చేసి, 58 మందిని ఆపరేషన్ నిమిత్తం మొదటి విడుతగా 30 మందిని కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆస్పత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్,ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు గ్రామ సర్పంచ్ సోమ ప్రభాకర్ ,సెక్రటరీ రెబ్బటి రాజశేఖర్ యాదవ్ , సభ్యులు నాంపల్లి రమేష్, గడ్డం శేఖర్ , బోనగిరి భూమేష్ , గురుడు శ్రీకాంత్ ఉపసర్పంచ్ నల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ధాన్యం తరుగు లేకుండా కొనుగోలు చేయాలి



వినతి పత్రం ఇస్తున్న రైతులు

నవతెలంగాణ-మల్లాపూర్

ధాన్యం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు కళ్లెం మహిపాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక తహసీల్దార్ వీర్సింగ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం కొనుగోలు జరపాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షుడు కాసరం భూమారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ క్యాతం మల్లారెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి,గ గడ్డం సత్యనారాయణ, వన్నాల నారాయణరెడ్డి, నల్ల అమరేందర్ రెడ్డి, నోముల రాజేందర్, గడ్డం సోమారెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్

నవతెలంగాణ-మల్లాపూర్:

తెలంగాణలో మూడోసారి అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వమేనని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌కి చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారు కొత్త పాత అని తేడా లేకుండా డాక్టర్ సంజయ్‌కుమార్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, మాజీ సర్పంచ్ రంగు రామగౌడ్, ఉపాధ్యక్షుడు సురకంటి తిరుపతి రెడ్డి,యూత్ జిల్లా నాయకుడు గనవేని మల్లేష్ యాదవ్ కుక్కుదుగు అశోక్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్



కండువా కప్పి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:

అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామం బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ మేకల సరస్వతీ మైసయ్య 200 మంది కార్యకర్తలతో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓపెన్ హౌస్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో ఆర్ఐలు జానిమియా, వేణు, ఐటి కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖాన్, ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ రాజు, షీ టీం ఎస్ఐ వెంకటేశ్వర్లు, విద్యార్థులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతోపాటు పకీర్ కొండాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు మద్దతుగా ఆ పార్టీ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ గుంటి, లక్ష్మి వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లల దశరథ్‌రెడ్డి, బర్దిపూర్ సర్పంచ్ సంగం సాగర్, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన ఏనుగు ధర్మయ్య, యాల్ల నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదు రోజుల జైలు

నవతెలంగాణ-కోల్‌సిటీ

మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో ఇద్దరు వ్యక్తులకు ఐదు రోజుల జైలు శిక్ష పడింది. రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ టి. ప్రవీణ్ కుమార్ వివరాల మేరకు.. వాహనాల తనిఖీలో చంటి శ్రీకాంత్, హర్జన్ సాయిరాం మద్యం తాగి వాహనాలను నడుపుతూ పట్టుబడ్డారు. వారిని సోమవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ఎదుట హాజరుపర్చగా విచారణ అనంతరం శ్రీకాంత్, సాయిరాంకు ఐదు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమావేశం



పాల్గొన్న మున్నూరు కాపులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో పట్టణ మున్నూరు కాపు సంఘ నాయకులు, కుల బాంధవులతో ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు అందరూ రాబోయే ఎలక్షన్లలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఉంటామని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో పట్టణ మున్నూరు కాపు కౌన్సిలర్లు, మున్నూరుకాపు నాయకులు, కులా బాంధవులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు కట్టుదిట్టమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. సోమవారం న్యూ ఢిల్లీ నుంచి ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ సమయంలో సమయపాలన, ఎన్నికల నిబంధనలు పాటించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తప్పనిసరిగా ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, ఆర్డీఓ రిటర్నింగ్ అధికారులు రాజేశ్వర్, నరసింహ మూర్తి, డీఎస్పీలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

షెడ్యూల్ సి-విజిలెన్స్‌పై సిఎంపిఎఫ్ కమిషనర్ అవగాహన



నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:

ఆర్జీ.2 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎంపీఎఫ్ కమిషనర్ హరి పచౌరీ షెడ్యూల్ సివిజిలెన్స్‌పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆఫీషియేటింగ్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, పర్సనల్, ఫైనాన్స్ అధికారులు సంక్షేమాధికారులు పాల్గొని మాట్లాడారు. .ఈ కార్యక్రమములో డిజిఎం పర్సనల్ అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతిరెడ్డి, డీవైపీఎంలు వేణుగోపాల్, వంశీధర్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్, ఓంకారి బాబు, సిఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ 7

రాజన్న సిరిసిల్ల

మంగళవారం | అక్టోబర్ 31, 2023 | www.navatelangana.com

ఎన్నికల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్



మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సిరిసిల్ల కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లో అధికారులు చేయవలసిన విధులపై జిల్లాలో గుర్తించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు , సెక్టార్ అధికారులకు సిరిసిల్ల పట్టణంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్‌తో కలిసి పరిశీలించారు. పోలింగ్ దే రోజు ప్రిసైడింగ్ ,సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన ముఖ్య పనులపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనల పై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమని అన్నారు. మాక్ పోలింగ్ కు ఏజెంట్ లు రాకపోతే అనుసరించాల్సిన విధానం, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ పూర్తి అయిన తర్వాత చేయాల్సిన పనుల పై జిల్లా కలెక్టర్ వివరించారు. పోలింగ్ రోజు ఏమైనా సందేహాలు ఉన్న, సమస్యలు ఎదురైనా సెక్టార్ అధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు ఆనంద్ కుమార్, మధుసూదన్, ప్రత్యేక ఉపకలెక్టర్ బి.గంగయ్య, సిపిఓ పి.బి.శ్రీనివాసచారి, డిడబ్ల్యుఓ లక్ష్మీరాజం పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించాలి



వినతిపత్రం ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ - వేములవాడ

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారంతో పాటు మధ్యాహ్నం పౌష్టికాహార భోజనం అందించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. కార్మికులపై వేధింపులు అరికట్టాలని ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం యూనియన్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు సోమవారం వేములవాడ ఎంఈఓకు వినతిపత్రం ఇచ్చారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు వంకాయల నరసమ్మ, సాయిలు, బి.రెడ్డి, లక్ష్మి సరోజన, కనకలక్ష్మి, సత్యవా, వెంకటప్పు, రజియా బేగం, కార్మికులు పాల్గొన్నారు.

రాణి రుద్రమతో బీజేపీలో గ్రూప్ రాజకీయాలు..

30మందితో మూకుమ్మడి రాజీనామా



మాట్లాడుతున్న వేణు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

రాణి రుద్రమ వల్ల బీజేపీలో గ్రూపు రాజకీయాలు తలెత్తాయని, పార్టీ తమకు అన్యాయం చేసిందని అందుకే మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నామని జిల్లా అధికార ప్రతినిధి అన్నాల్ దాస్ వేణు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. బండి సంజయ్ నాయకత్వంలో సిరిసిల్ల పార్టీ బలోపేతం అయ్యిందని, సంబంధం లేకుండానే ఆయన రాష్ట్ర అధ్యక్ష పదవిని మార్పు చేశారని మండిపడ్డారు. సిరిసిల్ల టికెట్ ఎవరో సంబంధం లేని వ్యక్తికి ఇచ్చారని అన్నారు. కనీసం కార్యకర్తల అభిప్రాయం కూడా తీసుకోకుండా ఒక దద్దమ్మకు టికెట్ ఇచ్చారని విమర్శించారు. సమావేశంలో నాయకులు సురువు వెంకటి, బూర విష్ణు, మల్లడపేట భాస్కర్, కంసాల మల్లేశం, సాయికృష్ణ, గడ్డం హరీష్ ఎల్లం అభిలాష్, నెరెళ్ల శ్రీధర్, కసర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం..

నవతెలంగాణ - ఇల్లంతకుంట

అరవై ఏడేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం దోపిడీకి గురైందని సిరిసిల్ల జెడ్పీ వైస్ చైర్మన్ వేణు అన్నారు. ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్, ఓబులాపూర్ గ్రామాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతలపల్లి వేణురావుతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడవ సారి రసమయి బాలకిషన్‌ను ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని ఎల్లారెడ్డిపేట మండలానే కాకుండా జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఎలగందుల అనసూయ, నాయకులు మెండె శ్రీనివాస్‌యాదవ్, బండారి బాల్‌రెడ్డి, కార్తీక్ గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - వీర్నపల్లి



వీర్నపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని నాఫ్‌కాబ్ చైర్మెన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటిసి కళావతి, ఎంపీపీ భూల, సెస్ డైరెక్టర్ మల్లేశం, జెడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు సాగర్, మహిళా అధ్యక్షురాలు కళా, నాయకులు రఫీ, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చల్మెడను కలిసిన చింతల్ ఠాణా గ్రామస్తులు..

నవతెలంగాణ - వేములవాడ



వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన సుమారు 100మంది ఎస్సి సంఘం సభ్యులు సోమవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావును నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.

అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు వేములవాడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహ రావుకే ఉంటుందని చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కోనరావుపేట మండలానికి చెందిన వడ్డెర సంఘం సభ్యులు పలువురు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరి, చల్మెడకు మద్దతు తెలుపుతామంటూ హామీ ఇచ్చారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అంబటి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు బొయిని శ్రీనివాస్ లు చల్మెడ సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరి, రాబోయే ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.

కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణరాఘవరెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కోనరావుపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు జీవన్‌గౌడ్, సర్పంచులు లింగంపల్లి సత్తయ్య, రేగులపాటి ఉమారాణి, వైస్ ఎంపీపీ రవి చందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

'సీనియార్టీ ప్రకారం ఎన్నికల విధులు కేటాయించాలి'



వినతిపత్రం ఇస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : ప్రస్తుతం జరుగుతున్న సాధారణ ఎన్నికల విధుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, వాటిని వెంటనే సరిచేసి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి, ఎన్నికల మ్యాన్ పవర్ అధికారి ఏ.రమేష్ కుమార్‌కు టిపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దోర్నాల భూపాల్‌రెడ్డి, దుమాల రమనాథ్‌రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్లకు ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ విధులు చాలామందికి కేటాయించలేదన్నారు.

పోలీస్ అమరవీరులను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలి

17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాసరావు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్



రక్తదానం చేస్తున్న పోలీసులు

అమరవీరులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క పోలీసు ముందుకు నడవాలని, రక్తదానం ప్రాణదానంతో సమానమని సిరిసిల్ల 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ యస్.శ్రీనివాసరావు అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రి అనుసంధానంతో 17వ పోలీస్ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎ.జయప్రకాష్ నారాయణ, సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ, ఆస్పత్రి వైద్య సిబ్బంది, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష మెజార్టీతో కేటీఆర్‌ను గెలిపించుకోవాలి

జడ్పీటిసి చీటి లక్ష్మణ్‌రావు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : లక్ష మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటీఆర్‌ను గెలిపించుకోవడమే లక్ష్యం అని జడ్పీటిసి చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రగతి ప్రధాన తెలంగాణ రాష్ట్రమని అత్యధిక మెజారిటీతో కేటీఆర్‌ను గెలిపించుకోవడం మన లక్ష్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

'కేటీఆర్‌పై మాట్లాడే హక్కు రాణి రుద్రమకు లేదు'

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : సిరిసిల్లకు బీజేపీ ఏం చేసిందని రాణి రుద్రమ చెప్పాలని.. మంత్రి కేటీఆర్‌పై మాట్లాడే హక్కు ఆమెకు లేదని బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ అన్నారు. ఆదివారం రాణి రుద్రమ విలేకరుల సమావేశంలో కేటీఆర్‌పై మాట్లాడిన తీరుపై ఆయన తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మాట్లాడారు. సమావేశంలో యూత్ నాయకులు మెట్ల రాజు, మునీర్, షాదా సికిందర్ మన్సూర్ అమ్ము, సాయి, పవన్, శ్రీధర్, కోడం వెంకటేశ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంటు కష్టాలే'

నవతెలంగాణ - కోనరావుపేట : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు కరెంటు కష్టాలేనని బీఆర్ఎస్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముప్పు జీవన్ గౌడ్ అన్నారు సోమవారం మండలంలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో యువకులకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. వేములవాడలో బీఆర్ఎస్ అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహ రావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు గంగసాని రమణారెడ్డి, నాయకులు చక్రాల వేణు, మాందాల శ్రీనివాస్, కసర్ల రాజు పటేల్ , రాస రత్నాకర్‌రెడ్డి, దయ్యాల శ్యామ్, వెంకటేష్ పాల్గొన్నారు.

'పోలీసులకు సహకరించాలి'



నవతెలంగాణ - కోనరావుపేట

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అందరు పోలీసులకు సహకరించాలని ఎస్సై ఆంజనేయులు అన్నారు. కోనరావుపేట మండలంలోని సుద్దాల, నిజామాబాద్, మలకపేట, ధర్మారం గ్రామాలలో పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలల్లో నగదు తరలించకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - కోనరావుపేట : రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ ఏపీడీ పాపారావు అన్నారు. సోమవారం మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఏ గ్రేడ్ ధాన్యం రేటు 2203, బి గ్రేడ్ 2180 ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఆయన వెంట ఐకెపి అధికారులు పాల్గొన్నారు.



కరెంట్ తీగలను సవరించాలని వినతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో వరి తదితర పంట పొలాల్లో వేసిన విద్యుత్ స్తంభాల పైన ఉన్న విద్యుత్ తీగలు సవరించాలని సోమవారం బిజెపి నాయకులు సెస్ అధికారులకు వినతి సమర్పించారు. గ్రామంలో ఇంటి ముందు లూస్ లైన్‌లు ఉన్నాయని, ఇంటిపై నుండి కూడా చేతులకు తగిలేలా వున్నాయని గ్రామ ప్రజలకు ప్రమాదకరంగా వుందని సెస్ అధికారులకు విన్నవించారు.

ఆడబిడ్డల ఆశీర్వాదమే కొండంత బలం

- మంత్రి గంగుల కమలాకర్
- సీతారాంపూర్‌లో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కరీంనగర్

ఆడబిడ్డల ఆశీర్వాదమే తనకు కొండంత బలమని, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీ పార్టీలని, ఆ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణ మరోసారి గుడ్డి దీపం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం కరీంనగర్ సీతారాంపూర్‌లో 21, 22వ డివిజన్ల మహిళల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరై స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన ఆడబిడ్డలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మీ రుణం తీర్చుకునేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. తెచ్చుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో దూసుకుపోతుందని, అభివృద్ధి చెందుతున్న తెలంగాణను మరోసారి దొంగల పాలు చేయొద్దని కోరారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్‌లతో ఇక్కడి యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 50 సంవత్సరాలుగా దరిద్రాన్ని చూశామని, ఇప్పుడు మనం తప్పుచేస్తే మరో 50 సంవత్సరాల మన భవిష్యత్ తరాలు దారిద్ర్యాన్ని చూసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులు నా కోసం కష్టపడితే 5 సంవత్సరాలు ఆడబిడ్డల కోసం కష్టపడతానని హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీలు ఓట్ల కోసం వస్తున్నారని, మీ పవిత్రమైన ఓటును ఆ పార్టీలకు వేసి వృథా చేయొద్దన్నారు. మరోసారి తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించాలి

- మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి
- ఎస్జీఎఫ్ఐ ఉమ్మడి జిల్లా జూడో పోటీలకు స్పందన



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ ఉమ్మడి జిల్లా క్రీడలకు, క్రీడా రంగానికి పుట్టినిల్లు అని, రాష్ట్రస్థాయిలో జరిగే అన్ని క్రీడల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు సత్తా చాటి పతకాల పంట పండించి తెలంగాణలో జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత అనంతరెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని మానేరు పాఠశాలలో జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-14 బాల బాలికల జూడో పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఆమె రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి పోతన శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో జూడో పోటీలకు వేదిక మానేరు విద్యాసంస్థలు అని అన్నారు. ఆత్మస్థైర్యానికి, ఆత్మ రక్షణకు జూడో క్రీడ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎస్జీఎఫ్ఐ రాష్ట్ర జూడో పోటీలు నిర్వహణను మానేరు విద్యాసంస్థలకు అవకాశం కల్పించాలని ఎస్జీఎఫ్ఐ శ్రీనివాస్‌ను కోరారు. జూడో సంఘం రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. జూడో క్రీడకు పెట్టింది పేరు కరీంనగర్ అని అన్నారు. గతంలో ఎన్నో మార్లు జాతీయ, రాష్ట్ర జూడో పోటీలను అట్టహాసంగా నిర్వహించామన్నారు. ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లా జూడో పోటీలకు కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుంచి సుమారు 150 మంది బాల బాలికలు హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పోటీల్లో రాణించిన క్రీడాకారులను నవంబర్ 1 నుంచి 3 వరకు హన్మకొండలో జరిగే 67వ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి అంతటి శంకరయ్య, పెద్దపల్లి జిల్లా జూడో సంఘం కార్యదర్శి సిలివేరి మహేందర్, పీడీ, పీఈటీలు రాజ్ కుమార్, ఎల్వీ రమణ, హన్మంతు, జ్యోతి, జిట్టబోయిన శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రాంతీయ క్రీడా పాఠశాల జూడో కోచ్ సాయిరాం యాదవ్, సుధాకర్, శ్రీధర్ కుమార్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి..

నవతెలంగాణ - ఇల్లంతకుంట

ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ సదన్ కుమార్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం కేంద్ర పోలీస్ బలగాలతో నిర్వహించిన కవాతు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఓటరు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ దాస సుధాకర్, సిబ్బంది భూమయ్య, మధు, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ సదన్ కుమార్

మోతె కాలువల నిర్మాణంతో 30వేల ఎకరాలకు సాగునీరు

- కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మొద్దు
- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - రామడుగు

మోతె రిజర్వాయర్‌కు బదులు రూ.255 కోట్లతో మోతె కాలువల నిర్మాణంతో ఇబ్బందులు తొలగిన బీఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని దత్తోజిపేట, రంగసాయిపల్లి, రుద్రారం, కొత్తపల్లి (గొండ్లపల్లె) గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధిక నష్ట పరిహారం చొప్పదండి నియోజకవర్గంలోనే ఇప్పించామని తెలిపారు. గత ప్రభుత్వాలు మోతె ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని 1000 కోట్ల రూపాయల ప్రతిపాదనలు చేయగా 11 గ్రామాలు ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయేవన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి మోతె రిజర్వాయర్ ను రద్దు చేసి 255 కోట్ల రూపాయలతో కాలువల నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాని, స్థానిక బిడ్డనైన తనను ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణలో నవంబర్ 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవితాలక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్ మామిడి తిరుపతి, సింగిల్విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో సరిపడా పారిశుధ్య కార్మికులను నియమించాలి

సీపీఐ(ఎం) సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మూషం రమేష్

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్‌కు పెరిగిన విపరీత పని భారం తగ్గించాలని, పెండింగ్ వేతనాల్లో కోత విధించకుండా మొత్తం అందించాలని సీపీఐ(ఎం) సిరిసిల్ల జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని జనరల్ ఆస్పత్రి ముందు సోమవారం కార్మికులు రెండు గంటలు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 230 పడకల ఆస్పత్రిలో కేవలం 40 మంది పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డ్స్‌తో పని పని చేయించడం వలన కార్మికులపై విపరీతమైన పడుతుందన్నారు. 120 మంది పని చేయాల్సి ఉందన్నారు. 75 పడకలు ఉన్నాయని ప్రభుత్వానికి అధికారులు తప్పుడు రిపోర్ట్ పంపించడం ద్వారా 40 మంది కార్మికులు పనిచేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే వారం రోజుల్లో సిబ్బందిని పెంచకుంటే, సరైన వేతనాలు ఇవ్వకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వ హాస్పిటల్ పారిశుధ్య కార్మికులు

ఉపాధి కూలీలకు డబ్బులు చెల్లించాలి



వినతి పత్రం ఇస్తున్న కూలీలు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : నాలుగు నెలలుగా పని చేసిన తమకు ఉపాధి హామీ డబ్బులు రావడం లేదని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్‌దాస్ పేటకు చెందిన శివరాత్రివారి సంఘం ఉపాధి కూలీలు సోమవారం ఉపాధి హామీ కార్యాలయానికి వచ్చి టెక్నికల్ అధికారి రాజుకు వినతి పత్రం ఇచ్చారు. కిషన్‌దాస్ పేటలోని జంగమొని పల్లె, పల్లె ప్రకృతి వనం, భక్తి సంఘం కాలువ, సర్వాయిపల్లె నుండి దనం గుండు వరకు కాలువ తీసినామని, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఉన్న చోట చెట్లకు నీళ్ళు పట్టిన డబ్బులు నాలుగు నెలల నుండి రావడం లేదని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వీరికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజు యాదవ్, కాంగ్రెస్ నాయకులు పుల్లయ్యగారి తిరుపతి, ఆంజగౌడ్ ఉపాధి హామీ కూలీలకు సంఘీ భావం తెలిపారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

హుజూరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్

నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ గ్రామ సీనియర్ నాయకుడు నల్లని సురేష్ అధ్వర్యంలో, హుజూరాబాద్ పట్టణానికి చెందిన ముస్లిం యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ అప్సర్ అధ్వర్యంలో అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజూరాబాద్ ప్రాంత అభివృద్ధే లక్ష్యం పని చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో అక్కపల్లి కొంరయ్య, చిగురు పెద్ద రాజయ్య నరిగే రాములు, చిగురు రాజమల్లు, అక్కపెల్లి శ్రీనివాస్, అక్కపెల్లి సంపత్, చిగురు రాజమల్లు, నరిగె మల్లయ్య గొదెం కొంరయ్య, గుండారపు రమేష్, ఎండి హుస్సేన్, చిగురు రాజయ్య, మహ్మద్ సిరాజ్, ఎండి సాధిక్, అబ్దుల్ హాదీ, ఎండి నవాబ్ పాషా, చాంద్పాషా, జాకీర్, గౌస్, అంకూస్, బాబుమీయా, సర్వర్, కరీమా, వహిద, పుల్లి, చాందినీ, ఖుర్షీద్, లాల్ బీ, హసీనా, హామీన, వికిరత్, నాదియ తదితరులు ఉన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వొడితల ప్రణవ్

బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటుతో పాటు బీసీ గణన చేపట్టాలి

- సింగిల్ డిజిట్‌కే పరిమితమని తెలిసి బీజేపీ బీసీ సీఎం నినాదం
- బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

నవతెలంగాణ - కరీంనగర్

దేశంలో రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బీసీ ప్రధాని మోడీ బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ మంత్రిత్వ శాఖ, బీసీల గణాంకాలను ఎందుకు చేపట్టలేదని బీఆర్ఎస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ప్రశ్నించారు. సోమవారం నగరంలోని 37వ డివిజన్ మీసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తానని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ మంత్రిత్వ శాఖతో పాటు బీసీల గణాంకాలను చేపట్టాలని కేంద్రాన్ని కోరిందన్నారు. అయినా ఇప్పటి వరకు చేపట్టకపోవడంతో బీసీలపై బీజేపీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని రకాలుగా మాయమాటలు చెప్పినా బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సింగిల్ డిజిట్ కూడా రాదనే భయంతోనే బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్రమంత్రి అమిత్‌షా ఇటీవల ప్రకటించారన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ బండి సంజయ్‌ని ఎందుకు ఆ పదవి నుండి తొలగించారో చెప్పాలని, బీసీలకు ద్రోహం చేసే పార్టీ ఏదైన ఉందంటే అది బీజేపీ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి గెలిచిన బండి సంజయ్ నాల్గున్నర సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఏంటో ప్రజలకు తెలిపి ఓట్లు అడగాలన్నారు. బీసీలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. బీసీలకు రూ.లక్ష రుణం ఇచ్చి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రశాంత్‌రెడ్డి, దీకొండ కుల్దీప్ వర్మ, షౌకత్, నవాజ్, ఆరె రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్

c m y k

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ -సుల్తానాబాద్‌రూరల్‌

పెద్దపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన యువకులు ఇతర పార్టీ నాయకులు దాదాపు 200 మందికి పైగా చింతకుంట విజయ రమారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌ తీర్థం పుచ్చుకున్నారు. సుల్తానాబాద్‌ మండలంలోని మంచిరామి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్‌ నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పేదల కష్టం తెలిసిన నాయకుడు ఎమ్మెల్యే దాసరి

నవతెలంగాణ -సుల్తానాబాద్‌ రూరల్‌

పేద ప్రజల కష్టాలు తెలుసుకునే ఏకైక నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అని ఎంపీపీ బాలాజీ రావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్‌ మండల ంలోని కనుకుల, మారుతినగర్‌ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుల్తానాబాద్‌ మండల బీసీ సెల్‌ కన్వీనర్‌ గరిగంటి కుమార్‌ బాబు, మాజీ ఎంపీటీసీ మైలారం నారాయణ లతోపాటు బిఆర్‌ఎస్‌ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్‌ సాగుపై అవగాహన

నవతెలంగాణ- సుల్తానాబాద్‌ రూరల్‌

సుల్తానాబాద్‌ మండలంలోని గర్రెపల్లి రైతువేదికలో ఆయిల్‌ ఫామ్‌ పంట సాగు ప్రాముఖ్యతపై పెద్దపెల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి అవగాహన కల్పించారు. ఆయిల్‌ ఫామ్‌ పంటకు 57 మొక్కల సబ్సిడీ రూపంలో రూ.20లకు ఒక్క మొక్కను అందిస్తున్నామని అన్నారు. డ్రిప్‌ సహాయంతో ఓసీ,బీసీలకు 90శాతం, ఎస్సీ ఎస్టీలకు 100శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డేవిడ్‌ రాజ్‌, ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి, ఏఈ ఓ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్‌

నవతెలంగాణ -సుల్తానాబాద్‌

ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్‌ అని మాజీ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ సాయిరి మహేందర్‌ సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు దుగ్యాల సంతోష్‌రావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్‌ పట్టణంలోని ఒకటో వార్డులో పెద్దపల్లి కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్‌ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపన తిరుగుతూ కాంగ్రెస్‌ ప్రవే శపెట్టిన ఆరు గ్యారెంటీ లను ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్‌ సీనియర్‌ నాయ కులు ప్రకాష్‌రావు, ఈర్ల శేఖర్‌, తిరుపతి రావు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కలవల శ్రీనివాస్‌, మామిండ్ల సది, కంకణాల తిరుపతి పాల్గొన్నారు.

ఒకటో వార్డు ప్రచారంలో దాసరి పుష్పలత

నవతెలంగాణ-సుల్తానాబాద్‌

సంబంధం వర్గాలకు న్యాయం చేసే ఏకైక పార్టీ బిఆర్‌ఎస్‌ అని దాసరి పుష్పలత అన్నారు. సోమవారం మున్సిపల్‌ పరిధిలోని ఒకటో వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌ పసిక్ల మమత సంపత్‌, అనుమాల అరుణ బాపురావు ,నీతూరెడ్డి, పళ్ళ అపర్ణ, రేవెల్లి తిరుపతి, గుర్రాల శ్రీనివాస్‌, కూకట్ల గోపి, నాయకులు సోషల్‌ మీడియా మండల ఇన్చార్జి రఫీక్‌, మున్సిపల్‌ యూత్‌ అధ్యక్షుడు వహీద్‌, మున్సిపల్‌ బి ఆర్‌ఎస్‌ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,పాపని సురేష్‌, గొట్టం మహేష్‌, కణవేన సతీష్‌, పాల్గొన్నారు.

స్మారక గ్రంథాలయ స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకోం

ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్‌

నవతెలంగాణ-గోదావరిఖని:

యు.రాములు స్మారక గ్రంథాలయ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే ఊరుకోమని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు తోకల రమేష్‌ హెచ్చరించారు. సోమవారం ఈ స్థలాన్ని వారు పరిశీలించి మాట్లాడారు. గోదావరిఖనిలో 1994లో ఓసిపి 3 కింద భూములు కోల్పోయిన నివాసితులకు, అదేవిధంగా ఐఎఫ్‌టియు కార్యాలయం కోసం 2000 సంవత్సరంలో గోదావరిఖని ప్రశాంత్‌నగర్‌లో సింగరేణి యాజమాన్యం స్థలాలను కేటాయించిందని తెలిపారు. కొంతమంది భూకబ్జాదారులు, పెద్దమనుషుల ముసుగులో చలామణి అవుతున్న వాళ్లు, అధికారంలో ఉండి కబ్జాలకు పాల్పడే వాళ్ళు కన్నేశారని ఆరోపించారు. మున్సిపాలిటీలో లేని ఇంటి నెంబర్లను సృష్టించి, లేని ఇంటిని సృష్టించి అక్రమంగా పట్టా పొంది ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. అమరుల స్ఫూర్తిని కొనసాగించేందుకు వారి



నిరసన తెలుపుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

పేరుపై ప్రజా చైతన్య కార్యక్రమాలు కొనసాగించేందుకు స్మారక గ్రంథాలయాన్ని నిర్మించేందుకు బస్తీ వాసులంతా సిద్ధంగా ఉన్నారని, ఈ స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జా చేస్తే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్‌ ప్రజాపంథా జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య,కట్ట తేజేశ్వర్‌, గూడూరి వైకుంఠం, పెండ్యాల రమేష్‌, ఆడెపు శంకర్‌, బస్తీ పెద్దలు కనకయ్య, చీమల తిరుపతి తదితరులున్నారు.

ఖనిలో కరాటే ఎస్‌జీఎఫ్‌ స్టేట్‌ సెలక్షన్స్‌

నవతెలంగాణ-గోదావరిఖని:

ఎన్టీపీసీ టీవీ గార్డెన్‌లో ఆదివారం రాత్రి ఉమ్మడి కరీంనగర్‌ జిల్లా స్కూల్‌ గేమ్స్‌ ఆఫ్‌ ఫెడరేషన్‌ (ఎస్‌జిఎఫ్‌) సెలక్షన్స్‌ జరిగాయి. ఈ సెలక్షన్స్‌కు ముఖ్య అతిథులుగా ఎస్‌జిఎఫ్‌ పెద్దపల్లి జిల్లా సెక్రటరీ శ్రీనివాస్‌, ఇన్రా ప్రైవేట్‌ లిమిటెడ్‌ చైర్మన్‌ మానస అనుతం రెడ్డిలు హాజరయ్యారు. విద్యార్థులు చదువుతోపాటు కరాటే నేర్చుకోవడం వల్ల ధైర్యంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ప్రయివేట్‌ సంస్థలలో మంచి స్థాయిలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వల్ల చదువుతోపాటు క్రమశిక్షణ వస్తుందని అన్నారు. ఈ ఉమ్మడి జిల్లా సెలక్షన్లకు కరీంనగర్‌, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన 150 విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జపాన్‌ శిటర్యు కరాటే స్కూల్‌కు చెందిన విద్యార్థులు అండర్‌ 14, అండర్‌ 17 విభాగంలో మెడల్స్‌ సాధించారు. అండర్‌ 14 విభాగంలో ముక్తిశ్రీ గోల్డ్‌ మెడల్‌, సహస్ర గోల్డ్‌ మెడల్‌, అండర్‌ 17 విభాగంలో దేవేంద్ర గోల్డ్‌ మెడల్‌, ప్రీతం సిల్వర్‌ మెడల్‌ సాధించారు. నల్గొండలో జరగబోయే స్టేట్‌ టోర్నమెంట్‌లో విద్యార్థులు పాల్గొంటారు. ఈ సెలక్షన్‌ అయిన , విద్యార్థులను, కోచ్‌ కరాటే శ్రీనివాస్‌ను జపాన్‌ శిటర్యు కరాటే స్కూల్‌ స్టేట్‌ ప్రెసిడెంట్‌ ఎం.రమేష్‌, సీనియర్‌ ఇన్స్ట్రక్టర్స్‌ శ్రీనివాస్‌, శ్రావణ్‌ కుమార్‌, నిరేష్‌ కుమార్‌, రోహిత్‌ కుమార్‌, సంజన, అభిజ్ఞ, శుభ శ్రీ, స్పోర్ట్స్‌ కౌన్సిల్‌ సెక్రటరీ బాణేశ్వరావు, స్పందన కబ్‌ సెక్రటరీ త్రివేది, చిరంజీవి ఆదిత్య వంశీకృష్ణ అభినందించారు.

మెదక్‌ ఎంపీపై దాడిని ఖండిస్తున్నాం

బిఆర్‌ఎస్‌ రామగుండం నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:

మెదక్‌ ఎంపీ దుబ్బాక నియోజకవర్గం బిఆర్‌ఎస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌ రెడ్డిపై జరిగిన కత్తి దాడిని రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్‌ఎస్‌ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశీర్వాదాన్ని నమ్ముకోవాలని, వారు వేసే ఓటు ఆధారంగా గెలవాలని బీఆర్‌ఎస్‌ బలంగా నమ్ముతున్నదని తెలిపారు. దురదృష్టవశాత్తు కొందరు ఓట్లకు బదులు కత్తులు, హింసను నమ్ముకుంటున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ప్రజాస్వామ్య వాదులు, ప్రజలపై విశ్వాసం ఉన్నవాళ్లు ముక్తకంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు. గుండాయిజం, రౌడీయిజంతో బెదిరించి ఎన్నికలలో గెలవలేరని గుర్తుంచు



మాట్లాడుతున్న బిఆర్‌ఎస్‌ నాయకులు

కోవాలని అన్నారు. సమావేశంలో బిఆర్‌ఎస్‌ రాష్ట్ర నాయ కులు, రామగుండం నియోజకవర్గం ముఖ్య అధికార ప్రతినిధి, అధికార ప్రతినిధులు, నాయకులు మూల విజయ రెడ్డి, మాదాసి రామమూర్తి, నడిపెల్లి మురళీధర్‌ రావు పర్లపల్లి రవీందర్‌, తోడేటి శంకర్‌గౌడ్‌, కుంట సాయి, కొలు గూరి సాయి, పుట్ట రమేష్‌, రవితేజ, పుగాకుల కొమురయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్‌ రామగుండం నియోజకవర్గ మైనార్టీ విభాగం ఇన్‌ఛార్జిగా అబ్దుల్‌గఫూర్‌

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్‌:

కాంగ్రెస్‌ రామగుండం నియోజకవర్గం మైనార్టీ విభాగం ఇన్‌ఛార్జిగా మహమ్మద్‌ అబ్దుల్‌ గఫూర్‌ నియామకమయ్యారు. స్థానిక మార్కండేయ కాలనీ ఆర్‌కె గార్డెన్‌లో కాంగ్రెస్‌ రామగుండం నియోజకవర్గం మైనార్టీ విభాగం ఇన్‌చార్జి మహమ్మద్‌ అబ్దుల్‌ గఫూర్‌ని నియమిస్తూ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్‌ ఠాగూర్‌ మక్కాన్‌ సింగ్‌ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు అక్బర్‌ అలీ చేతుల మీదుగా సోమవారం అందించారు. తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ బాబుకు, జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ రాజ్‌ఠాకూర్‌కు, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు అక్బర్‌ అలీకి, నాయకులు బొంతల రాజేష్‌, మహంకాళి స్వామిలకు అబ్దుల్‌ గఫూర్‌ కృతజ్ఞతలు తెలిపారు.

నవంబర్‌ 5న జరిగే మాదిగ మహాగర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-గోదావరిఖని:

నవంబర్‌ 5న హైదరాబాద్‌ ఇందిరాపార్కులో తలపెట్టిన మాదిగ మహాగర్జన సభను విజయవంతం చేయాలని టిఎంఆర్‌పిఎస్‌ కోర్‌ కమిటీ సభ్యుడు కొండ్ర శంకర్‌, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి యాసర్ల రాజ్‌కుమార్‌ (తిమోతి) పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం మహా గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. రామగుండం నియోజకవర్గం నుండి టిఎంఆర్‌పిఎస్‌ నాయకులు, కార్యకర్తలు, అలాగే మాదిగ కుల బాంధావులు, మేధావులు, మహిళలు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఈర్ల ప్రేమ్‌ కుమార్‌, మేడి ప్రవీణ్‌, మాచర్ల శ్రీనివాస్‌, శ్రీను, మహిళా నాయకు రాలు సుందిళ్ల రేణుక తదితరులున్నారు.

వడ్డెర కులస్తులపై దాడులను ఆపాలి

నవతెలంగాణ-మల్లాపూర్‌

మండలంలోని పాత దామరస్పెల్లి గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన పల్లపు రాజేష్‌ గ్రామానికి చెందిన ఇటీవల కొంత మంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. కాగా రాజేష్‌పై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని నిర్మల్‌ జిల్లా వడ్డెర కులస్తుల అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు సోమవారం డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌, నరేష్‌, రమేష్‌, రాకేష్‌, సాయిలు, తదితరులున్నారు.

ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో విజిలెన్స్‌ అవగాహన వారోత్సవాలు

నవతెలంగాణ-గోదావరిఖని:



ప్రతిజ్ఞ చేయిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్‌

సింగరేణి ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్‌ అవగాహన వారో త్సవాలను ప్రారం భించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్‌ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో 1987 సంవత్సరంలో ఏర్పాటు చేసిన విజిలెన్స్‌ విభాగ వారోత్సవాలను అక్టోబర్‌ 30వ తేది నుండి నవంబర్‌ 05వ తేదీ వరకు ప్రతీ సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అవినీతిని తిరస్కరించండి, దేశం పట్ల నిబద్ధత కలిగి ఉండండి అనే నినాదంతో ఈ సంవత్సరం విజిలెన్స్‌ వారోత్సవాల ఉద్దేశమని తెలిపారు. అదేవిధంగా సోమవారం ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌ మెంట్‌లలో విజిలెన్స్‌ అవగాహన వారో త్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం రాం మోహన్‌, డిప్యూటీ పర్సనల్‌ మేనేజర్‌ అని నరేన్‌ చక్రవర్తి, అధికారులు ఎస్‌.ధనలక్ష్మి, రాజం, ఆంజనేయులు, బాల సుబ్రమణ్యం, శ్రీనివాస్‌, వీరారెడ్డి, సీనియర్‌ పిఓ బంగారు సారంగ పాణి, శ్రావణ్‌ కుమార్‌ తదితరులున్నారు.

మహిళ అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇవ్వండి

రామగుండం బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజ కవర్గం నుంచి ఇప్పటివరకు ఎంతో మంది నాయకులకు అవకాశం కల్పించారని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఒక మహిళగా అవకాశం కల్పించాలని రామగుండం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి కార్మికులను కోరారు. సోమవారం 2వ ఇంక్లయిన్‌ కార్మికులను కలిసి ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. అనంతరం గనులపై ప్రతి కార్మికుడిని పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బిజెపిలో చేరిన జూపాక రాజయ్య, రాజేశంతో పాటు తదితరులకు పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి సంధ్యారాణి ఆహ్వానించారు.ఈ సమావేశంలో బీఎం ఎస్‌ ప్రెసిడెంట్‌ యాదగిరి సత్తయ్య, వైస్‌ ప్రెసిడెంట్‌ ఆకుల హరిన్‌, కార్యదర్శి సాయివేణి సతీష్‌, కేంద్ర ఉపాధ్యక్షులు సారంగపాణి, కేంద్ర కార్యదర్శి మాదాసు రవీందర్‌, 2వ ఇంక్లైన్‌ సెక్రటరీ పెంచాల వెంకట స్వామి, తాట్ల లక్ష్మయ్య, పాల్గొన్నారు.

మెజిషియన్స్‌ అసోసియేషన్‌ సిల్వర్‌ జూబ్లీ వేడుకల పోస్టర్‌ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్‌:



త్వరలో నిర్వహించనున్న ఉమ్మడి కరీంనగర్‌ జిల్లా మెజిషియన్స్‌ అసోసియేషన్‌ సిల్వర్‌ జూబ్లీ వేడుకల పోస్టర్‌ను రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ సోమవారం ఆవిష్కరించారు. ముందుగా ఇంద్రజాలికులు ఎమ్మెల్యే చందర్‌ని సన్మానించి బొకేను అందజేశారు. అసోసియేషన్‌ ఏర్పాటై 25 సంవ త్సరాలు పూర్తి కావడం, వేడుకలు నిర్వహించుకోవడం అభినం దనీయమని ఎమ్మెల్యే చందర్‌ అన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌ నాయకులు కౌశిక హరి, అసోసియేషన్‌ గౌరవాధ్యక్షులు మేజిక్‌ రాజా, ప్రధాన కార్యదర్శి యతి రాజ్‌ కాన, సభ్యులు మేజిక్‌ హరి, రత్నాకర్‌ గౌడ్‌, గోపి తదితరులున్నారు.